క్లుప్తంగా

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

- విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 4 ఏళ్ల 10 నెలల కాలంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటేయ్యాలని విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కోరారు. మండలంలోని కొండకరకాం గ్రామంలో తన తండ్రి, డిప్యూటీ స్పీకర్, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి తరఫున ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమెకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆమె ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకున్న నాయకుడు మన జగనన్న అని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల వేళ టీడీపీ కూటమి నేతలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ నడిపేన శశిభార్గవి, పార్టీ మండల అ ధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డెంకాడ: మండలంలోని అక్కివరం, రాజుపులోవ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా మండలంలోని పలు గ్రామాలకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు విజయనగరం ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. గొలగాం, గంట్లాం, మోపాడ, జగన్నాథపురం గ్రామాల్లో పూర్తిగా, అక్కివరం, డి.తాళ్లవలస, మోదవలస గ్రామాల్లో కొంతభాగానికి విద్యుత్ సరఫరా ఉండదన్నారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



కవాతు చేస్తున్న పోలీసులు

విజయనగరం క్రైమ్: స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు ఆదివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని పూల్‌బాగ్ కాలనీ, ఖాదర్‌నగర్, దాసన్నపేట, లంకవీధి, రాజీవ్‌నగర్ కాలనీలో ఈ ఫ్లాగ్‌మార్చ్ జరగ్గా, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని ప్రజలను పోలీసులు కోరారు. కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ ఆర్.గోవిందరావు, సీఐ కోరాడ రామారావు, ఎస్ఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సుందరాకాండ గానం

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీసీతారామస్వామి దేవస్థానంలో ఆదివారం ఆలపించిన సుందరాకాండ గానం ఆద్యంతం అలరించింది. శ్రీరామనవమి వసంతోత్సవాల సందర్భంగా విశాఖపట్నానికి చెందిన శ్రీవిష్ణు గానామృత వర్షిణి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెస్ రామారావు స్వరపరిచిన ఈ గానాన్ని మహిళలు ఆలపించారు.

ఉనికిని కాపాడుకునేందుకే లేనిపోని విమర్శలు



మాట్లాడుతున్న కార్పొరేటర్ తవిటిరాజు

విజయనగరం: అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కాళ్ల గౌరీశంకర్ తన ఉనికిని కాపాడుకునేందుకే ప్రజానాయకుడు, విజయనగరం అభివృద్ధి ప్రదాత అయిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిపై లేనిపోని విమర్శలకు పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు అన్నారు. ఇదే విషయమై ఆయన నగరంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని, గౌరీశంకర్ చేస్తున్న చౌకబారు వ్యాఖ్యలను ఎవరూ నమ్మరన్నారు. రెవెన్యూ విధానాలు, లావాదేవీల పట్ల ప్రజలందరికీ అవగాహన ఉందని, వాస్తవం కాని మాటలను మాట్లాడుతూ పనికిరాని కాగితాలను చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మానుకోవాలని హితవుపలికారు. ఎన్నికల సమయంలో ఆయన చేసేవి ఊసరవెల్లి రాజకీయాలన్న విషయం అందరూ గుర్తించాలన్నారు. కోలగట్ల పేరుపై గానీ, ఆయన కుటుంబ సభ్యుల పేర్లపై గానీ భూములు ఆక్రమించినట్లు రుజువు చేసినట్లయితే దేనికైనా తాను సిద్ధమని సవాల్ విసిరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు గౌరీశంకర్ చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. నిజమైన ఆధారాలుంటే దమ్ముంటే చూపించాలన్నారు. సమావేశంలో నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు, కార్పొరేటర్ కనకాల నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్



విజయనగరం పూల్‌బాగ్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు



విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు



డెంకాడ: ఏపీఎస్‌పీ బెటాలియన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న అడిషనల్ కమాండెంట్ సామ్యూల్, తదితరులు

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల నాయకులంతా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతర ఆయన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతగానో పాటుపడ్డారని, ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా అట్టడుగు వర్గాలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించి, సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఆయన చూపిన సన్మార్గంలో యువత నడవాలని ఆకాంక్షించారు.

–సాక్షి నెట్‌వర్క్.



విజయనగరం అర్బన్: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో అంబేడ్కర్ జయంతి



విజయనగరం ఫోర్ట్: అంబేడ్కర్ సేవలను కొనియాడుతున్న దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు మురళీమోహన్



నెల్లిమర్ల: జరజాపుపేటలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



డెంకాడ: డీఆర్ పాలెంలో జరిగిన కార్యక్రమంలో జై భీమ్ అని నినాదాలు చేస్తున్న ఎంపీపీ వాసుదేవరావు తదితరులు



విజయనగరం అర్బన్: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న జేఎన్‌టీయూ(జీవీ) వీసీ సుబ్బయ్య



విజయనగరం పూల్‌బాగ్: విజయనగరంలో అంబేడ్కర్ జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు



పూసపాటిరేగ: పేరాపురంలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తుల జై భీమ్ నినాదాలు

పూర్వవిద్యార్థుల కలయిక

విజయనగరం అర్బన్: మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది. 1974–1982 విద్యాసంవత్సరాల్లో చదువుకున్న వారంతా కళాశాల ఆవరణలో సమావేశమై, ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆటపట్టించుకుంటూ సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. అనంతరం తెలుగు అధ్యాపకులుగా పనిచేసిన ఎ.గోపాలరావు, కుసుమ హరనాథ్‌లను సన్మానించారు.

ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టాలి

విజయనగరం రూరల్: రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై రాజకీయ కక్షతో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్‌కౌశిక్, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశాల మేరకు సారిక గ్రామంలో పార్టీ యువజన విభాగం కార్యకర్తలతో ఆదివారం సమావేశమైన వారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి వైఎస్సార్ సీపీ యువజన విభాగం కీలకపాత్ర పోషించాలని కోరారు. సీఎం జగనన్న చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అలాగే టీడీపీ కూటమి నేతలు చెబుతున్న అబద్ధాలు, అసత్యాల వెనక ఉన్న రాజకీయ దురుద్దేశం వివరించి, ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు కోరాడ రవికుమార్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం



కొవ్వాడ అగ్రహారంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుపై పూలవర్షం కురిపిస్తున్న గ్రామస్తులు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొవ్వాడ అగ్రహారం గ్రామంలో ఆదివారం పర్యటించిన ఎమ్మెల్యేకు కోలాటం, తప్పెటగుళ్ల ప్రదర్శనలతో గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ ఆరు భారీ క్రేన్లతో గజమాలలు వేసి, ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. అలాగే సీఎం జగనన్న సహకారంతో నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు. అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతూ, అర్హులందరికీ కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఎన్నికల వేళ ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ కూటమి నాయకులు సిద్ధమయ్యారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని, అలాగే పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి కె.రఘుబాబు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, ఎంపీపీ ఎం.కల్యాణి, జెడ్పీటీసీ ఎం.సీతాలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ ఎం.శ్రీనివాసరావు, సర్పంచ్ కె.రఘు, మాజీ సర్పంచ్‌లు సత్యం, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



డెంకాడ: చొల్లంగిపేటలో ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ వాసుదేవరావు తదితరులు

డెంకాడ: మండలంలోని చొల్లంగిపేట, డీఆర్ పాలెం, నగరపుపేట, సేరీపాలెం, గొల్లపేట తదితర గ్రామాల్లో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జోన్–2 జోనల్ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, యువ నాయకుడు బడ్డుకొండ ప్రదీప్ తదితరులు కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, సీఎం జగన్ సంక్షేమ పాలనను వివరించారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బడ్డుకొండ అప్పలనాయుడును, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు రొంగలి కనకసింహాచలం, సర్పంచ్‌లు కోరాడ కనకరాజు, అట్టాడ కృష్ణ, గూడేల విష్ణు, ఎంపీటీసీ సభ్యుడు గుడివాడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకనే దాడులు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం: నగరంలోని డబుల్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



విజయనగరం: సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: విజయవాడలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆగంతకులు జరిపిన రాళ్లదాడి అప్రజాస్వామికమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం స్థానిక గంజిపేటలో జరిగిన అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న ఆయన తొలుత అక్కడి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్నపై జరిగిన దాడిని ఓ పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ప్రజల్లో ఆయనకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే టీడీపీ దాని తోకపార్టీలు కలిసి ఈ తరహా దుశ్చర్యకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య భారతంలో జరిగిన ఇటువంటి దాడులను ఖండించాల్సింది పోయి, కావాలనే దాడి చేయించుకున్నారని టీడీపీ నేతలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీయే గెలుస్తుందని, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పట్నాన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నపై దాడి ఓ పిరికిపంద చర్య..

విజయనగరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ఆయనపై దాడులు జరుగుతున్నాయని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడో డివిజన్ డబుల్ కాలనీలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన ఇంటింటికీ వెళ్లి, ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. అలాగే ఎంపీగా మరోసారి పోటీ చేస్తున్న తనను, ఎమ్మెల్యేగా మళ్లీ పోటీ చేస్తున్న కోలగట్లను గెలిపించాలని అభ్యర్థించారు. ఆ తర్వాత విజయవాడలో జగనన్నపై ఆగంతకులు జరిపిన రాళ్లదాడిని ఓ పిరికిపంద చర్యగా అభివర్ణించి, ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దుర్ఘటనలు క్షమించరావన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజాబలాన్ని నిరూపించుకోవాలే గానీ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడడం టీడీపీ కూటమికి మంచిది కాదన్నారు. రానున్న ఎన్నికల్లో వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ తమను మరోసారి ఆశీర్వదిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేసి, చూపిస్తామన్నారు. కార్యక్రమంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శెట్టివీరవెంకట రాజేశ్వరరావు, ఐదో డివిజన్ కార్పొరేటర్ గాదం మురళి తదితరులు పాల్గొన్నారు.

భౌతికదాడులు తగవు..

విజయనగరం రూరల్: విజయవాడలో సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై ఆగంతకులు జరిపిన రాళ్లదాడిని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు ఖండించారు. ఇదే విషయమై ఆయన స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో భౌతికదాడులు తగవన్నారు. సీఎంపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడిచేసినట్లేనన్నారు. ప్రజలకు అన్నివిధాలా మేలు చేస్తున్న ఏకైక నాయకుడు మన జగనన్న అని, ఆయనకు ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు కుట్రలు పన్ని, దాడులు చేయిస్తున్నాయని విమర్శించారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బోద అప్పలకృష్ణ ఉన్నారు.



విజయనగరం రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు



నెల్లిమర్ల రూరల్: మాట్లాడుతున్న టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీను

నెల్లిమర్ల రూరల్: సీఎం జగన్‌పై రాళ్లదాడిని టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు ఖండించారు. ఇదే విషయమై ఆయన సీతారామునిపేటలో మీడియాతో ఆదివారం మాట్లాడుతూ దాడి జరిగిన ప్రదేశంలోని సీసీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆగంతుకలను పట్టుకుని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

సంక్షేమమే ప్రధాన ఆయుధం

- ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని గర్వంగా చెబుదాం
- పెత్తందారుల మాటలు నమ్మి మోసపోవద్దు
- డబ్బులకు ఆశపడి ఎవరూ వ్యక్తిత్వాన్ని పాడు చేసుకోవద్దు
- వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నెల్లిమర్ల రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన నాలుగేళ్ల 10 నెలల కాలంలో సంక్షేమ పథకాలతో ఎవరికీ ఏ కష్టం రాకుండా చూసుకున్నారని, అందుకే సంక్షేమమే ప్రధాన ఆయుధంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దివంగత మాజీ మంత్రి పెనుమత్స సాంబశివరాజు స్వగ్రామం మొయిదలో పార్టీ మండల, నగరపంచాయతీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. తొలుత అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించిన ఆయన అనంతరం రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల కురుక్షేత్రంలో గతం(2019)లో వచ్చిన ఫలితాలే పునరావృతం కావాలని, ఆ దిశగా ప్రతిఒక్కరూ కష్టపడాలన్నారు. జిల్లాలో ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, మెడికల్ కళాశాలను నిర్మించుకోవడమే కాకుండా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తెచ్చుకున్నామన్నారు. మరికొద్దిరోజుల్లో రెండోసారి జగనన్న ముఖ్యమంత్రి కాగానే విశాఖపట్నం పరిపాలన రాజధానిగా మారుతుందన్నారు. సిద్ధం సభలతో పాటు, మేమంతా సిద్ధం పేరిట నిర్వహిస్తున్న బస్సుయాత్రకు విశేష ప్రజాదరణ లభిస్తోందని, ఇది చూసి టీడీపీ కూటమి నేతలకు వెన్నులో వణుకుపుడుతోందన్నారు. ఎక్కడికి వెళ్లినా వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలవాలని, సీఎం జగనే మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని కోరుకుంటున్నారన్నారు. నెల్లిమర్లలో అధికారాన్ని డబ్బుతో కొనాలని కొందరు చూస్తున్నారని, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి, మంచి చేస్తున్న నాయకుడికి మద్దతు పలకాలన్నారు. ఏ సమయంలో ఏ ఆపద వచ్చినా తలలో నాలుకలా అందుబాటులో ఉంటామన్నారు.

భౌతికంగా లేకుండా చేద్దామనే ఆలోచన..

ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న సీఎం జగనన్నను భౌతికంగా దూరం చేయాలనే ఆలోచనలో ప్రతిపక్షాలు ఉన్నాయని విమర్శించారు. నాడు పాదయాత్ర సమయంలో కూడా విశాఖ విమానాశ్రయంలో దాడి చేశారని, నేడు విజయవాడలో దాడికి పాల్పడడం చాలా బాధాకరమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా జగన్‌తో ప్రజలను విడదీయలేరన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జి.సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీరాములనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ వెంకటరమణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్ సాంబశివరావు, పార్టీ సీనియర్ నేత కందుల రఘుబాబు, పూసపాటిరేగ, డెంకాడ మండల పార్టీ అధ్యక్షులు పి.అప్పలనాయుడు, బి.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోయి అమెరికా వెళ్లిపోయారు..



ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న నాయకులకే మద్దతు పలకాలి. గత ఎన్నికల్లో నెల్లిమర్ల నియోజకవర్గంలో పోటీ చేసి, డిపాజిట్లు కూడా రాకపోవడంతో ఆ అభ్యర్థి అమెరికాకు వెళ్లిపోయారు. మళ్లీ ఎన్నికలు రావడంతో.. కొన్నిరోజుల నుంచి ప్రజలను మభ్య పెడుతూ తిరుగుతున్నారు. ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి.

–బెల్లాన చంద్రశేఖర్, ఎంపీ, విజయనగరం.

జాకీలు పెట్టి లేపినా పార్టీ లేవడం లేదు..



చంద్రబాబు ఓటమి భయంతో పొత్తులు పెట్టుకున్నారు. ఎన్ని జాకీలు పెట్టి లేపుతున్నా వారి పార్టీ లేవడం లేదు. యువతకు ఉద్యోగాలిస్తానని నమ్మించి మోసం చేసిన వారు కూటమి అభ్యర్థిగా ఉండడం మన దురదృష్టకరం. ప్రజలకు ఏ కష్టం రాకుండా సీఎం జగన్ చూసుకుంటున్నారు. జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే రాయితో దాడి చేశారు. ఈ దాడులు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. జగనన్నపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి.

– బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్యే, నెల్లిమర్ల.

అందుబాటులో ఉంటాం..



ఎవరికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటాం. రూ.30 విలువ చేసే బకెట్‌కు ఆశపడి ఓట్లేస్తే ఊబిలో చిక్కుకున్నట్లు అవుతుంది. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం. మెజారిటీ ఇవ్వడమే మన పని. చంద్రబాబుకు ఓ చెడు అలవాటుంది.. ఓడిపోతున్నప్పుడు దాడులు చేయిస్తుంటాడు. గతంలో అమిత్‌షా తిరుపతి వస్తే ఆయన కారుపై కూడా రాళ్లు విసిరించిన ఘనత చంద్రబాబుది.

–డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, ఎమ్మెల్సీ.

కులమతాలకతీతంగా పాలన..



కుల, మత, రాజకీయాలకు అతీతంగా, అవినీతికి తావులేకుండా జగనన్న పాలన కొనసాగింది. ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజల తలరాతలు మారాయి. గ్రామస్థాయిలో ప్రభుత్వ భవనాలు అందుబాటులోకి తీసుకువచ్చి, గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చారు. కూటమి నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు.

–నెక్కల నాయుడుబాబు, పరిశీలకులు, నెల్లిమర్ల నియోజకవర్గం.